క్లుప్తంగా

ఎస్వీ కళాశాలకు చేంజ్ మేకర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న కళాశాల సెక్రటరీ

సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలకు చేంజ్ మేకర్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ రూరల్ సెక్టార్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభించింది. ఇటీవల గ్లోబల్ స్కూల్ లీడర్స్ కన్సార్టియం వారు హైదరాబాద్‌లో నిర్వహించిన ఇన్‌స్పైర్ 3.0 2023 కార్యక్రమంలో అవార్డు లభించినట్లు కళాశాల సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సూర్యతండాలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్ యాకునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోహనల్‌లాల్, రాందాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం


పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం అన్నారు. శుక్రవారం కొత్తగూడెం గ్రామంలో డ్రెయినేజీ పనులను ప్రారంభించి మాట్లాడారు. రూ.4లక్షలతో గ్రామంలో డ్రెయినేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్, గాయత్రి, నజీర్, నాగరాజు, చంటి, సతీష్, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

అర్వపల్లి : పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. కొమ్మాల గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివా రణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్. పద్మ, గోపాలమిత్ర ఎస్.అర్జున్, అటెండర్ యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

మద్దిరాల : సీజనల్ వ్యాధుల పట్ల పశుకాపరులు జాగ్రత్తగా ఉండాలని మండల పశువైద్యాధికారి అసిఫా అన్నారు. శుక్రవారం పోలుమల్ల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆదాయం

అర్వపల్లి: ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులు నెల నెలా ఆదాయం పొందవచ్చని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయకుడు రంగు మత్యంరాజు కోరారు. శుక్రవారం కొమ్మాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకొని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మారపాక జనార్దన్, మారపాక స్పందన పాల్గొన్నారు.

చెట్లు నరికిన వ్యక్తులపై కేసు

ఆత్మకూర్ (ఎస్) : భూతగాదాల నేపథ్యంలో జమాయిల్ చెట్లను నరికిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మెట్టు మల్లారెడ్డి సర్వేనంబర్ 873, 1078లో గల 4 ఎకరాల 11గుంటల భూమిని తన పెద్ద కూతురు లలితకు పసుపు కుంకుమ కింద పదేళ్ల క్రితం ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన తుక్కని రవితేజ రెడ్డితో ఆమె వివాహం జరగ్గా.. తండ్రి ఇచ్చిన ఈ భూమిలో ఏడేళ్ల క్రితం జమాయిల్ తోట వేశారు. రామచంద్రాపురం గ్రామంలో తుక్కని రవితేజరెడ్డికి.. ఆత్మకూర్ (ఎస్) మండలం పాత సూర్యాపేట గ్రామానికి చెందిన పాటి శ్రీధర్‌రెడ్డికి భూతగాదాలు ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఈనెల 2వ తేదీన మధ్యాహ్నం సమయంలో పాతసూర్యాపేట గ్రామానికి చెందిన పాటి శ్రీధర్‌రెడ్డి, పాటి శ్రీకాంత్‌రెడ్డి, పాటి సరళ మరికొందరు వ్యక్తులు సుమారు 400 జమాయిల్ చెట్లను నరికేశారు. దీంతో మెట్టు మల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


నరికిన చెట్లను పరిశీలిస్తున్న పోలీసులు

ముమ్మరంగా హరితహారం పనులు

- పెన్‌పహాడ్ మండలంలో ఈ ఏడాది 2లక్షల మొక్కలు లక్ష్యం
- ఇప్పటికే లక్షకుపైగా మొక్కలు నాటించిన సిబ్బంది


మహ్మదాపురంలో గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులు


దోసపహాడ్‌లో మొక్కలు నాటుతున్న కూలీలు

పెన్‌పహాడ్ : తెలంగాణలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలు పెంచారు. ఇప్పటికే గ్రామాల్లోని ఖాళీ స్థలాలు, రోడ్ల పక్కన, పాఠశాలల్లో గుంతల తవ్వకం పనులు పూర్తి చేశారు. వర్షాలు కురవడంతో ఉపాధిహామీ కూలీలు మొక్కలు నాటుతున్నారు. మండలంలోని 29 గ్రామాల్లో ఈ ఏడాది 2లక్షల మొక్కలు నాటాలనే టార్గెట్‌ను అధికారులు నిర్దేశించారు. ఇప్పటివరకు దాదాపు లక్షా 13వేల మొక్కలను నాటారు. ప్రతి ఇంటికీ ఆరు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ఆయా గ్రామాల్లోని డ్వాక్రా, మహిళా సంఘాల సహకారంతో పెరటి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నారు. ప్రతి ఇంటికీ జామ, గులాబీ, నల్లనేరడు, మందారం, కారివేపాకు, సీతాఫలం మొక్కలను అందజేస్తున్నారు. పెరటి మొక్కల పంపిణీలో మహిళా ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటున్నారు.

మొక్కలను సంరక్షిస్తాం



మా గ్రామంలో పాఠశాలలు, ఆలయాలు, ఇతర ఖాళీ స్థలాల్లో ఉపాధి కూలీలు గుంతలు తవ్వి మొక్కలు నాటారు. ఈ సారి నాటిన మొక్కల్లో ఒక్కటి కూడా ఎండిపోకుండా చర్యలు చేపడతాం.
- బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్, అనంతారం

29 నర్సరీల్లో మొక్కలు పెంచాం



హరితహారంలో భాగంగా మండలంలోని 29 నర్సరీల్లో పెంచిన 2లక్షల 43వేల మొక్కలను నాటేందుకు సిద్ధం చేస్తున్నాం. ఇప్పటికే దాదాపు లక్షా 13వేల మొక్కలను నాటడం జరిగింది.
- రవి, ఏపీఓ

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన


బాణసంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు

భానుపురి : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 27వ వార్డులో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మంత్రి అనుచరులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను అక్రమ కేసులతో అడ్డుకోలేరని అన్నారు. సుప్రీం కోర్టులో రాహుల్‌గాంధీకి అనుకూలంగా తీర్పు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో షఫీఉల్లా, గోదల రంగారెడ్డి, ఎండీ.ఫరూక్, పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు, నేరేళ్ల మధు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు ప్రజా విజయం

మద్దిరాల : పరువు నష్టం కేసులో సుప్రీం కోర్టు తీర్పు కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని, ఇది ప్రజా విజయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక బీజేపీ కక్షపూరిత చర్యలకు పాల్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చిపాల వెంకన్న, బొబ్బిలి వెంకన్న, పాక అమృతమల్లు, బర్పటి ఉపేందర్, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఓబీసీ జాతీయ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

సూర్యాపేట రూరల్ : ఈ నెల 7వ తేదీన తిరుపతిలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఓబీసీ జాతీయ మహాసభకు సంబంధించిన పోస్టర్లను బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్ యాదవ్, టీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ అశోక్, జనసేనా సమితి జిల్లా అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్, పెన్‌పహాడ్ మండల బీసీ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, బీసీ విద్యార్థి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్, కిరణ్, కోల కర్ణాకర్, నరేష్ పాల్గొన్నారు.

నూతనకల్ : ఆంధ్రప్రదేశ్‌ని తిరుపతిలో ఈనెల 7న నిర్వహించే ఓబీసీ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు బ్రహ్మాండ్లపల్లి భవానిశంకర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగే మహాసభలకు దేశవ్యాప్తంగా బీసీ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో బత్తుల నరేష్, వెంకటేష్, రాజేష్, అయోధ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

గ్రామీణ స్థితిగతులపై అధ్యయనం


గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా అవగాహన కల్పిస్తున్న సామాజిక విజ్ఞాన విద్యార్థినులు

పెన్‌పహాడ్ : సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్, హైదరాబాద్‌కు చెందిన బీఎస్సీ డిగ్రీ విద్యార్థినులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా గ్రామీణ కుటుంబ స్థితిగతులపై అధ్యయనం చేసినట్లు కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్.సుగంధి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామ పటం, వెన్ డయాగ్రమ్, చార్ట్ చిత్రాల రూపంలో ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డి.ఆదర్శ్, ఎ.కిరణ్, ఎంపీటీసీ జానకమ్మ, విద్యార్థినులు సృజన, సుమేధ, అనురాధ, ఆలేఖ్య, గౌతమి, శివాని, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి


నాగారంలో నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, తదితరులు

నాగారం : మండల కేంద్రంలో గోడకూలి మృతి చెందిన శీల రాములు, రామక్క, శీనుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వేరు, వేరుగా మృతులకు నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మృతుల కుటుంబానికి తక్షణమే డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అనాథలైన పిల్లల పేరు మీద ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు పేర్ల నాగన్న, లక్ష్మణ్, కొండయ్య, నర్సయ్య, పరశురాం, సుధాకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షుడు మొలకపురి చిరంజీవి, గాజుల మహేందర్, మంగదుడ్ల రమేష్, గిరిప్రసాద్, బొబ్బలి కిరణ్, అనంతుల సోమేష్, కడారి సుజాత, అర్జున్, నరేష్, పండు తదితరులు పాల్గొన్నారు.

మృతులకు పలువురి నివాళి..

నాగారం మండల కేంద్రంలో ఇంటి గోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన శీల రాములు, రామక్క, శీనులు మృతి చెందడంతో వారి మృతదేహాలకు ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాలరమేష్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు, జెడ్పీటీసీ కడియం ఇందిరా పరమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞాన సుందర్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక తదితరులు శుక్రవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి సోమయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షుడు మొలకపురి చిరంజీవి, గాజుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తుకు నేడు చివరి గడువు

నాగారం : రైతుబీమా పథకం దరఖాస్తుల స్వీకరణ గడువు శనివారంతో ముగుస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి పెండోట గణేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు దరఖాస్తులకు అర్హులని, 2023 జూన్ 18వ తేదీలోపు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు బీమాకు దరఖాస్తు చేసే రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలన్నారు. ఆయనతో పాటు ఏఈఓలు రమ్యతేజ, వసిమా, సాయిరాజ్ ఉన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి దివ్య అన్నారు. శుక్రవారం ఆమె రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తుకు ఈ నెల 5వ తేదీ చివరి రోజు అని తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం పొందిన లేదా ధరణిలో ఈ ఏడాది జూన్ 18వ తేదీ వరకు డిజిటల్ సంతకం అయిన రైతులు మాత్రమే అర్హులన్నారు. నేరుగా వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం


అర్వపల్లి : కోమటిపల్లిలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు

అర్వపల్లి : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని తుంగతుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని కోమటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తిమ్మాపురం సెక్టార్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ఆమె వివరించారు. తల్లిపాలు బిడ్డకు వరుసగా ఆరు నెలలు ఇస్తే ఎలాంటి వ్యాధులు ఉండవని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనిత, సర్పంచ్ జాల నర్సయ్య, కార్యదర్శి ఫర్హాన, ఉపాధ్యాయురాలు సృజన, అంగన్‌వాడీ టీచర్ శివరంజని, శైలజ, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బండరామారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు వెంటనే తల్లిపాలు తాపించాలని, ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పూలమ్మ, గర్భిణులు, బాలింతలు తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అనంతారం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, ఏపీఎం అజయ్, ఏపీఓ రవి, ఎంపీఓ నరేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిఫా, అంగన్‌వాడీ టీచర్లు మామిడి వసంత, జానీభేగం, ఊర్మిళ, విజయ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌పై ప్రధాని మౌనం దురదృష్టకరం


తిరుమలగిరి : పోరెళ్ల దాసు స్మారక స్థూపం నిర్మాణం పనులను పరిశీలిస్తున్న నాగార్జున్‌రెడ్డి

తిరుమలగిరి : మణిపూర్ రాష్ట్రంలో గత 100 రోజులుగా మారణ హోమం జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉండడం దురదృష్టకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. తొండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తిరుమలగిరి తొలి ఎంపీపీ పోరెళ్ల దాసు స్మారక స్థూపం నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ఓటమే సీపీఎం లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, సీపీఎం మండల కార్యదర్శి జి.ఉప్పలయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, వనం సోమయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్

కఠినంగా శిక్షించాలి

సూర్యాపేటటౌన్ : మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్పందన కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. మణిపూర్‌లో ఇలాంటి ఘటనలు కొనసాగుతున్నా మోదీ ప్రభుత్వం కనీసం పార్లమెంట్‌లో చర్చించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, గోపినాథ్, కునుకుంట్ల సైదులు, జనార్దన్, నర్సయ్య, మధు, వెంకట్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారుడు పగిడిమర్రి రాజు ఇటీవల చెరువులో పడి మరణించాడు. దీంతో బాధిత కుటుంబానికి శుక్రవారం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, సాంస్కృతిక సారథి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు మేడిపల్లి వేణు, చింతల సురేష్ పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

అర్వపల్లి : కోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాచకొండ ప్రభాకర్, ఉపాధ్యాయులు సాయిలు, రాము, ఎన్‌ఎం అనంతుల సరస్వతి, ఆశా కార్యకర్తలు నాగమ్మ, యల్లమ్మ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

తిరుమలగిరి : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సెకండ్ ఏఎన్ఎంలు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం స్థానిక పోలీసులు సెకండ్ ఏఎన్ఎంలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఏఎన్ఎంలు వెంకటమ్మ, శ్రీలత ఉన్నారు.

పెన్‌పహాడ్ : తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సెంకడ్ ఏఎన్ఎంలను శుక్రవారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.

న్యాయవాది పద్మనాభరెడ్డికి నివాళి

చివ్వెంల : పేదోడి న్యాయవాదిగా గుర్తింపు పొంది సుమారు 60 వేల కేసులను వాదించిన ఆంధ్రప్రదేశ రాష్ట్రం అనంతపురం జిల్లా యాడికి గ్రామానికి చెందిన న్యాయవాది సి.పద్మనాభరెడ్డి వర్ధంతిని శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అ సోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

యానాల మల్లారెడ్డికి నివాళి

దురాజ్‌పల్లి : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు యానాల మల్లారెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, కారింగుల వెంకన్న, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పార్టీ సబ్ డివిజన్ నాయకులు ఎస్‌కే సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్


తిరుమలగిరిలో అరెస్టయిన జీపీ కార్మికులు

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ పిలుపు నేపథ్యంలో స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తుగా జీపీ కార్మికులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బక్కయ్య, రాజు, వెంకటయ్య, యాకయ్య తదితరులు ఉన్నారు.

చివ్వెంల : హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి నేపథ్యంలో పంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కె.సాగర్, ఉపాధ్యక్షుడు బి.కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాంబాబు, కార్యదర్శి ధరావతు శ్రీను. బి.భిక్షం. మంగ్యా, రవి, నరసింహారావు, శంకర్, లింగయ్య, మురళి, నాగయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : చలో అసంబ్లీ నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు, రెండో ఏఎన్ఎంలు, మున్నూరు కాపు సంఘం నాయకులను అర్వపల్లిలో శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి రోజంతా స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయిన వారిలో ఏఎన్ఎంలు విజయశాంతి, నాగరాణి, కార్మికులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, ఎం. నాగార్జున, లింగయ్య, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, వెంకన్న, యుగేందర్, అజిత, అంజయ్య, శ్రీలత, మున్నూరుకాపు సంఘం నాయకులు దిర్శనపు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల సాధనకు ప్రభుత్వం కృషి చేయాలని కారోబార్ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య, పెద్దింటి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట 30వ రోజు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలిపారు.

బతుకమ్మ ఆడి జీపీ కార్మికుల నిరసన

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం 30వ రోజు అర్వపల్లిలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బతుకమ్మలు ఆడి నిరసన తెలిపారు. అలాగే కార్యాలయ గేటు వద్ద సిబ్బందిని లోపలికి వెళ్లనీయకుండా కొద్దిసేపు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపు ఇవ్వడంతో మండల పోలీసులు శుక్రవారం పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా జేఏసీ నాయకులు తన్నీరు వెంకన్న, మండల అధ్యక్షుడు బండారు సైదులు, ప్రసాద్, పవన్, పీటర్, శ్రీను, ప్రవీణ, లింగ నాయక్, వెంకన్న, వీరయ్య, అంజయ్య, శేఖర్ పాల్గొన్నారు.

మద్దిరాల : మల్టీపర్పస్ వర్కర్లు మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపు ఇవ్వడంతో మండలంలోని పారిశుద్ధ్య కార్మికులను శుక్రవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు.

పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం తగదన్నారు.


అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో..


చివ్వెంలలో..

రూ.20లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఆర్‌ఎం శ్రీనివాసులు

సూర్యాపేట రూరల్ : ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవాలని ఏపీజీవీబీ ఆర్‌ఎం పెండ్యాల శ్రీనివాసులు అన్నారు. ఎండ్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన భూక్యా సైదా భార్య నాగమణికి ఏపీజీవీబీ ద్వారా రూ.20లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కును శుక్రవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దండి సుగుణమ్మ, బ్యాంకు అధికారులు రాజేష్, రాజశేఖర్‌రెడ్డి, జగదీష్, జ్ఞానసుమ, భరణి, కిరణ్, గ్రామస్తులు కుంట్ల వెంకటనాగిరెడ్డి, కుంట్ల సుదర్శన్‌రెడ్డి, శంకర్, జోతుల లింగయ్య, భీష్మరెడ్డి, జానయ్య పాల్గొన్నారు.

పథకాలపై కళాజాతా

నూతనకల్ : ప్రజా సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండాలో ప్రజలకు కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి వేణు మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధులపై కళారూపాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతులోతు రంగమ్మమాన్‌సింగ్, కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, గజ్జి మంజుల, పల్లెల రామలక్ష్మణ్, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, శ్రీకాంత్ పాల్గొన్నారు.


తహసీల్దార్లకు సన్మానం

తుంగతుర్తి : తుంగతుర్తి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యాదగిరిరెడ్డిని శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్‌ను సన్మానించిన వారిలో అబ్బాగాని సత్యనారాయణ, యాకు నాయక్, రచ్చ నవీన్, అంబేద్కర్, మురళీ, దినేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు

నాగారం : కష్టపడి పనిచేసిన ఉద్యోగికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న హరిశ్చంద్రప్రసాద్‌కు శుక్రవారం నాగారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా హరిచంద్రప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎస్‌ఐ ముత్తయ్య, ఏఓ గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య గౌడ్, డీటీ షహీన్ బేగం, ఆర్‌ఐ లక్ష్మీనరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి


వినతిపత్రం ఇస్తున్న మహిళాసంఘాల నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : బాల్యవివాహాల నిర్మూలనకు అధికారులు సహకరించాలని ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డికి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు పుష్పలతకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గిలకతుల సైదమ్మ, కేతమ్మ, గాయత్రి, జానకమ్మ పాల్గొన్నారు.

వరిలో తడి పొడి విధానంతో అధిక దిగుబడులు

అర్వపల్లి : వరి సాగులో తడి పొడి విధానంతో అధిక దిగుబడులు సాధించవచ్చని కోర్ కార్టన్ ఎక్స్ సొల్యూషన్ అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. నర్సింహారెడ్డి, స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గోస్మియా అన్నారు. శుక్రవారం అడివెంల గ్రామంలో జరిగిన రైతుల అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల నీటి సామర్థ్య యజమాన్య పద్ధతులు పాటించడం ఎంతో అవసరమని చెప్పారు. అనంతరం వరి పొలంలో నీటి కొలత పైపులను అమర్చారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ అలీ, పాండు, సూపర్‌వైజర్ యాకూబ్‌నాయక్, మత్స్యసంఘం చైర్మన్ పిట్టల జానయ్య, బంటు యాదగిరి, వివిధ మండలాల కోఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.


అడివెంలలో వరి పొలంలో నీటి లెవల్‌ను పరిశీలిస్తున్న సంస్థ ప్రతినిధులు